మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 6 మే 2024 పేజీలు 8

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ హర్ష**



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగానిర్వహించాలనీ నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ మయాంకుమిత్తల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూఈ నెల 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచించారు. సెంటర్ లోపలికి సెల్ ఫోన్ల ను అనుమతించరాదని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మోడీ 22 మందిని ధనవంతులను చేశారు.

- కాంగ్రెస్ దేశంలోని ప్రతి కుటుంబాన్ని ధనవంతులను చేస్తుంది
- 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పిస్తాం
- రాజ్యాంగాన్ని మోదీ చించేయాలని చూస్తున్నారు
- నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి.
- జన జాతర బహిరంగ సభలో రాహుల్ గాంధీ




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** దేశంలో నరేంద్ర మోడీ కేవలం 22 మందిని ధనవంతులను రని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలోని ప్రతి కుటుంబాన్ని ధనవంతులను చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి లో ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భమగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నిరుపేదలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరిగింది అంటే.. అది కేవలం భారత రాజ్యాంగం వల్ల అన్నారు. బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి లభించింది అంటే కేవలం రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు. 50 శాతం వెనకబడిన వర్గాల వారు ఉన్నారు.. వీరందరి హక్కులు కాపాడేందుకు ప్రవేశపెట్టిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు. బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ రాజ్యాంగాన్ని ప్రజల శ్రేయశు కోసం రచించారన్నారు. అలాంటి మహత్తర రాజ్యాంగాన్ని తుంచి వేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించే ఎన్నికలు.. నేను మాటిస్తున్నాను.. ఈ పుస్తకాన్ని కాపాడుతాను అన్నారు. బిజెపి అనే పార్టీ కేవలం 2 లేదా 3 శాతం వ్యక్తుల కు సబంధించిన పార్టీ.. నరేముద్ర మోడీ గత పదేళ్లుగా చేసింది కేవలం 22 కుటుంబాలను కాపాడే పని చేశారన్నారు. ఆదాని వంటి కోటీశ్వరులకు లక్షల కోట్లు రుణాలు నరేంద్ర మోడీ మాఫీ చేశారన్నారు కానీ.. రైతుల రుణాలను ఏనాడు మాఫీ చేయలేదన్నారు. దేశంలోని విమానాశ్రయాలు, రోడ్లు, ఓడ రేవులు, విద్య సంస్థలు, బ్యాంకులు ఆదాని.. అంబానీల చేతిలో పెట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు తెచ్చిందన్నారు. 30 వేల ఉద్యోగాలను తెలంగాణ యువకులకు ఇచ్చారన్నారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించిందని తెలిపారు. రూ.500 కె వంట గ్యాస్ ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాగానే జాతీయ జన. గణన చేపట్టి.. ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల వాటా ఎంత ఉందో తేల్చి చెప్తామన్నారు. భారత దేశంలో రాజ్యాంగం వల్ల లభించిన రిజర్వేషన్లలను అంతం చేయాలని చూస్తుందన్నారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు కల్పించడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజు కేవలం రూ.250 మాత్రమే కూలీ లభిస్తున్నదన్నదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.400 చేస్తామన్నారు. విడో పెన్షన్లు సైతం రెట్టింపు చేసి ఇస్తామన్నారు. 21వ శతాబ్దంలో మహిళలు పురుషులతో సమానంగా కష్టపడి పని చేస్తున్నారన్నారు.. మరో 8 గంటలు అదనంగా ఇంటి పనులు చేస్తున్నారన్నారు. పురుషులు 8 గంటలు పని చేస్తే.. మహిళలు 16 గంటలు పని చేస్తున్నారన్నారు. కానీ ఈ 8 గంటల అదనపు పనికి మహిళలకు ఎలాంటి జీతం లభించిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మహత్తర పథకాన్ని ప్రవేశ పెట్టనుందన్నారు. అందుకోసం నిరుపేద కుటుంబాలకు ఒక జాబితా తయారు చేసి.. ప్రతి కుటుంబంలో ఒక మహిళ పేరిట ఏడాదికి రూ.1 లక్ష బ్యాంకులో జమ చేస్తామన్నారు. నరేంద్ర మోడీ 22 మందిని ధనవంతులను చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని ప్రతి కుటుంబాన్ని ధనవంతులను చేస్తామన్నారు. నరేంద్ర మోడీ భారత దేశంలోని యువతను నిరుద్యోగులను చేశారని.. భారత్ జోడో యాత్రలో నాకు నిరుద్యోగులు చెప్పారన్నారు. అందుకే నిరుద్యోగులకు జాబ్ గ్యారెంటీ పథకం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు సెక్టర్లలో ఉద్యోగాలు కల్పిస్తామని, ఏడాదికి రూ.1 లక్ష మీ అకౌంట్ లో ఉంటాయన్నారు. దేశానికి నైపుణ్యమైన యువ శక్తి లభిస్తుందన్నారు. బిజెపి రైతుల రుణమాఫీ చేయలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మొట్ట మొదట రైతుల రుణ మాఫీ చేస్తామనన్నారు. దేశంలో చిచ్చు పెట్టాలని చూస్తే పార్టీ బిజెపి అన్నారు. బడుగు వలహీన వర్గాల సంక్షేమాన్ని ఎన్నుకోండి అన్నారు. నరేంద్ర మోడీ ధనికుల ప్రభుత్వం నడిపిస్తారు.. దానివల్ల దేశానికి ఎలాంటి లబ్ది లేదన్నారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఏపీ అభ్యర్థి మల్లు రవికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు.



# సిట్టింగ్ ఎంపికి ఫిట్టింగ్

- ప్రచారానికి మాజీల మోకాలడ్డు
- ముందుకు సాగని కారు ప్రచారం
- పలు అసెంబ్లీ సెగ్మెట్లలో నామమాత్రం
- తెరాస శ్రేణుల్లో క్రాస్ ఓటింగ్ భయం




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా రాజకీయ పార్టీలు ముందుకు సాగుతున్నాయి. కాంగ్రెస్ బిజెపి బిఆర్‌యస్ పార్టీలు నువ్వా నేనా అనే రీతిలో తలపడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో లోక్‌సభ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇక్కడ రాజకీయ ఉద్దండులు పోటీ చేస్తుండడంతో సీన్ బిగ్ ఫైట్‌గా మారింది. అయితే గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ పడినవారే తుది బరిలోకి దిగడంతో ఈసారి గెలుపు ఎవరిది అనే ఆసక్తి నెలకొంది. పదేళ్ళపాటు అధికారంలో ఉన్న బిఆర్‌యస్ పార్టీ గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకుంది. తిరిగి ఇప్పుడు కూడా ఆయనకే టికెట్ ఇచ్చి నిలబెట్టడంతో ఇక్కడ రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. టిఆర్‌యస్ అధికారం కోల్పోవడం, ఊహించని విధంగా కాంగ్రెస్ గద్దెనెక్కడం, మోడీ చరిష్మతో కమలంపై ప్రజల్లో ఆదరణ పెరుగుతుండడంతో ఈసారి విజయం ఎవరికి వరిస్తుందో అని అంతట ఆసక్తి నెలకొంది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ విషయానికి వస్తే సిట్టింగ్ ఎంపి టిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి సవా లక్ష సమస్యలు ఎదురౌతున్నాయనే ప్రచారం జరుగుతుంది. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఈ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో ప్రచారానికి వెళ్ళకుండా మోకాళ్ళద్దడంతో ప్రచారం కాస్త మందకొడిగా జరుగుతుంది. మొత్తం ఏడు సెగ్మెంట్లలో ప్రచారం జరుగుతుండగా ఒక్కటి రెండు మినహా మిగత చోట్ల కారు ప్రచారం ముందుకు సాగడం లేదు. మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎంపిగా గెలిచిన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించాలి అంటే మాజీ మంత్రి అనుమతి తీసుకునేవారు అని ప్రచారం జరుగుతుంది. అధికారంలో ఉన్నందున అప్పుడు మాజీ మంత్రితో పాటు కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు కూడా ఫిట్టింగ్ పెట్టడంతో మన్నె శ్రీనివాస్‌రెడ్డికి చాలా చోట్ల పరిచయాలుగాని సరియైన గుర్తింపు గాని లభించలేదు అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఒక్కటి, రెండు నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు మన్నెకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పటికిని తెరాస శ్రేణుల్లో ఇప్పుడే క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా అంటిముట్టనట్టుగా ఈ ఎన్నికలు తమవి కావు అని భావనతో నామమాత్రంగా ప్రచారంలో పాల్గొంటున్నారని టాక్ వినిపిస్తుంది. కేవలం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, డబుల్‌బెడ్రూం ఇళ్ళు, ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలపైన్నే గంపెడంత ఆశలు పెట్టుకొని ఎన్నికల ప్రచారంలో మన్నె శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటున్నారు. టిఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం కారణంగా కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు ధీటుగా ఎన్నికల ప్రచారం జరగడంలేదు అని సీనియర్లు వాపోతున్నారు. ఈ కారణంగానే మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్డ్ కార్యక్రమాలు కూడా ఆదరాబాదరగా జరుగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తంపైన సిట్టింగ్ ఎంపి మన్నెకు ఈసారి ఎన్నికల్లో మాజీలు గట్టెక్కిస్తారో, ముంచుతారో ఎన్నికల ప్రచారం వరకు వేచి చూడాల్సిందే.

## అప్పంపల్లి లో ధూంధాం కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్

## రైతులకు పక్కాగా రుణమాఫీ అమలు చేస్తాం

**- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** రైతులకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామని వాటిలో భాగంగా రైతులకు ఆగస్టు 15 లోపే బ్యాంకుల ద్వారా రుణమాఫీ పత్రాలు అందిస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో బాగంగా అప్పంపల్లి , దాసర్ పల్లి, తిరుమలపూర్, గ్రామాల్లో ధూంధాం కార్యక్రమంలో పర్యటించి, ఎన్నికల ప్రచారంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రైతులకు వివరించారు. అడుగు అడుగున గ్రామస్తులను పలకరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి, చెల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మి కాంత్ రెడ్డి,అప్పంపల్లి యస్.సుదర్శన్ , శ్రీనివాస్ రెడ్డి, మాధవ రెడ్డి,నరిములు, అనంత్ రెడ్డి,బోయ నర్సింహులు, శాంతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి,నాగి రెడ్డి,తిరుమలాపూర్, ధనుంజయ్, దసర్ పల్లి నాయకులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో ఎంతో బిజీగా ఉండి క్షణం తీరకలేకున్నా ఆదివారం పలు శుభకార్యాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. వనపర్తి మండలంలోని కుడుకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ కూతురు పుట్టుచీర కార్యక్రమానికి మాజీ మంత్రి హాజరై ఆశీర్వధించారు. అనంతరం పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి తమ్ముడు రామకృష్ణా రెడ్డి కూతురు డోలారోహన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ నియోజవర్గ ఇంచార్జ్ ,రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షులు కే. మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, నాయకులు శివన్న, మాధవరెడ్డి, కొండన్న, సంపత్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము ,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ కృష్ణయ్య



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** నారాయణపేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి సమక్షంలో కోయిలకొండ వైస్ ఎంపీపీ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఆచా ర్య పూర్ గ్రామపంచాయతీలో ఉన్న 50 మంది భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరాడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రాజు నాయక్, రవి నాయక్ ,రామస్వామి, విట్టల్ నాయక్, యాదయ్య ,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు మోది

**- చెప్పిందే చేస్తాం,**

**- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేశాయపల్లి ఎక్స్ రోడ్డు దగ్గర గల ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆదివారం నాడు బిజెపి పార్టీలో పలువురు నాయకులు చేరారు. ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మన పార్లమెంట్ పరిధిలో స్థానిక వ్యక్తిగా నాకు ప్రతి నియోజకవర్గంలోని అన్ని మండలాలపై అవగాహన ఉన్నది. ఇక్కడ అవసరాలు నెరవేర్చ విధంగా అన్ని పనులు జరగాలంటే కేంద్రంలో ఏర్పడేది పక్కాగా బిజెపి ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ కూడా బిజెపి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే మోడీకి గిఫ్ట్ ఇచ్చిన వాళ్ళం అవుతాం. ప్రపంచ పటంలో మన దేశ స్థానం సుస్థిరంగా నిలవాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలి అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన రంజిత్ రెడ్డి దాన దొంగ, గుడ్ల దొంగా అని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సిటీ సరిహద్దుల్లో గల ఓ హనుమాన్ టెంపుల్ ని ధ్వంసం చేసి అపార్ట్మెంట్లు కట్టించి అమ్ముకున్న ఘనత రంజిత్ రెడ్డికే దక్కుతుంది. స్థానిక పరిస్థితులపై అతనికి పూర్తిస్థాయిలో అవగాహన లేదు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ స్థాయికి తగ్గిన విధంగా నడుచుకోకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చింది అంటూ మాట్లాడడం అతని అవివేకం. నేను చాలా గ్రామాలలో తిరుగుతూ , చదువు రాని నిరక్షరాశులను అడిగిన మనకు రేషన్ షాపులలో ఇచ్చేది మోడీ బియ్యం అని అని సాధారణ ప్రజలనుకుంటున్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేవి రైతులకు ఎరువుల కోసం భారీ సబ్సిడీలతో యూరియా, గ్రోమోర్ తదితర ఎరువులతో పాటు మరెన్నో పథకాలు అందజేస్తున్నారు, అంతేకాకుండా యువకులకు ఎన్నో రకాల స్కీములు ప్రవేశపెట్టినది కేంద్ర ప్రభుత్వం కాదా అని అడుగుతున్నా. కుటుంబాల ఆత్మగౌరవం కొరకు, ప్రతి కుటుంబానికి టాయిలెట్లు నిర్మించిన ఘనత మోడీది. మోడీ పేద ప్రజలకు ఏం కావాలో అవి చెప్పినవి చేస్తారు, చెప్పనివి కూడా అమలు చేస్తారు. ఎందుకంటే అతను చిన్నప్పటి నుండి బీదరికంలో పుట్టి పెరిగిన వ్యక్తి కాబట్టి బీదల బాధలు అతనికి తెలుసు కాబట్టి అందరిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చి ఎన్నో రకాల సబ్సిడీలు వారి బ్యాంకు ఖాతాలోన వేస్తున్నారు. ఇటువంటి మంచి పనులను చూసే ఎంతోమంది నాయకులు ఆకర్షితులై మోడీ వెంట నడవడానికి ఈరోజు భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ స్థాయిలో ప్రధాన నాయకులు కె ఎస్ ఆర్ ట్రస్టు చైర్మన్ అయిన శరత్ కుమార్ రెడ్డి, అలాగే ఉమ్మడి గండేడ్ మండల మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, అలాగే కులక చర్ల ముదిరాజు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు లతోపాటు పలువురు మండల స్థాయి, గ్రామస్థాయి కార్యకర్తలు కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి, మన పార్టీ బిజెపిలో చేరడం శుభసూచకమన్నారు. ఈ సందర్భంగా నాయకులకు కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు., ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు, నియోజకవర్గ నాయకులు శంకర్, పార్టీ గండేడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, సంజీవరెడ్డి, రాములు పెద్ద సంఖ్యలో ఆయా గ్రామాల యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖలీల్ భాయ్...

**- కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరా...**

**- నేరెళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ ఖలీల్...**

**- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన సాగుతున్నందున అందుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఖలీల్ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు రంగారెడ్డిగూడ లోని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్వగృహంకు వెళ్లినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో వీరికి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కట్ట బెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలోని జన జాతర సభలో

**- పేదలకు రాహుల్ గాంధీ వరాల జల్లు**





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్డీఏ కూటమికి బిజెపి కూటమికి జరిగే ఎన్నిక సిద్ధాంతం కోసం జరిగే ఎన్నికలు అన్నారు ఈ దేశంలో మహిళలకు దళితులకు ఆదివాసీలకు బీద బలహీన వర్గాలకు ఏదైనా లభించింది అంటే అది రాజ్యాంగం ద్వారానే అన్నారు భారతదేశంలో 50% ఉంది వెనుకబడి ఉన్నారు వీరందరి హక్కులు కాపాడేది భారత రాజ్యాంగమే అన్నారు మోడీజీ ఈ బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాల రాయాలని చూస్తున్నాయి. అంబేద్కర్ నెహ్రూ గాంధీ లేనిదే రాజ్యాంగమే లేదన్నారు. భారతదేశంలో కాంగ్రెస్ ఉన్నంతకాలం రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరు అని అన్నారు బిజెపి పార్టీ కేవలం 22 మంది ధనికుల కోసంకోసం పనిచేస్తున్న పార్టీ అన్నారు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతాం ప్రతిపక్షాలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ జోగులాంబ అమ్మవారి సాక్షిగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణాన్ని కాంగ్రెస్ పార్టీ తీర్చుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.ఇవాళ ఎర్రవల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన మాట్లాడతూ.. నల్లమల్ల అడవుల్లో పుట్టిన తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని ఎమోషనల్ అయ్యారు. తమ ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దె దించాలని, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమను దెబ్బ కొట్టేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అందుకే పాలమూరులో వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్‌లో మల్లు రవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలా అయితేనే పాలమూరు పౌరుషం ఏంటో ప్రత్యర్థులకు తెలుస్తోందని, ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పోయిన డిసెంబర్‌లో కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ సెమీ ఫైనల్‌లో విజయం సాధించిందని, రాబోయే మే 13న తెలంగాణ తరఫున రాహుల్ గాంధీ, గుజరాత్ తరఫున నరేంద్ర మోడీ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగబోతోందని తెలిపారు. అందులో గుజరాత్‌ను చిత్తుగా ఓడించి తెలంగాణ గెలిపిద్దామని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు శ్రీనగర్లో మూడు రంగుల జెండా ఎగరవేసింది రాహుల్ గాంధీ అన్నారు కృష్ణానది తుంగభద్రా నది మధ్యలో ఉన్నదే నడిగడ్డ ప్రాంతం మాట ఇస్తే మడమ తిప్పని నడిగడ్డ ప్రజలు అన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ. దేశ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ గారు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారన్నారు దేశ సంపద వనరులు మన దేశ సంపద బిజెపి అదాని అంబానీలకు దక్కుతుందన్నారు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోచుకుందన్నారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి దిక్సూచి రాహుల్ కుటుంబమని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీని అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటేసి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి అన్నారు.

## ఎం.బి. కన్వెన్షన్ మహాసభల కరపత్రం విడుదల



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఎం.బి.కన్వెన్షన్ కరపత్రం ను ఎంబి.జిసి నాయకులు విడుదల చేశారు నిర్వహణ కొరకు సంఘాలను నిర్మాణాత్మక రీతిలో భాగస్వాములుగా చేయుటకు ఆదివారం చిన్నచింతకుంట,అమర చింత,మక్తల్ ఫీల్డ్ పరిధి లోని సంఘాలను దర్శించి ఆహ్వానిస్తున్న జి.సి ట్రజరర్ బ్ర.ఎ .టైటస్ రాజేందర్ ,బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ జి. యోన,జి.సి. కౌన్సిల్ మెంబర్ బి. తిమోతి ,అమర చింత ఫీల్డ్ సెక్రటరీ రెవ.ఎస్.ఫిలోమన్ ఎంబిడీవో సెక్రెటరీ ఎస్.శేఖర్ ,అమర చింత,చింతకుంట ఎంబి సంఘాల నాయకులు శ్రీనివాస్ పీటర్,సి.యాకోబు,విజయ్,ప్రవీణ్,అఖిల్,మదన్ పాల్గొన్నారు.

## జడ్చర్లలో హెూమ్ ఓటింగ్

### - పరిశీలించిన అబ్జార్వర్ షెవాంగ్ గ్యాచో భూటియా



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జడ్చర్లలో ఆదివారం హెూమ్ ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావి గడ్డ ప్రాంతంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్దులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుండే ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ హెూం ఓటింగ్ అవకాశం కల్పించిందని అధికారులు తెలిపారు . ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ కంపార్ట్మెంట్ లో పారదర్శకంగా రూట్ ల వారీగా నియమించిన బృందాలు హెూం ఓటింగ్ నిర్వహించారు. ఈ హెూం ఓటింగ్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా హెూం ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఆయన వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, నయాబ్ తహసిల్దార్ రాజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటికుంట రాంచందర్ రెడ్డి.

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎం.పి అభ్యర్థి మల్లు రవి

#### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో చేరిక.





**గద్వాల మేజర్ న్యూస్ :** మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ తాటికుంట గ్రామానికి చెందిన రాంచందర్ రెడ్డి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషంపల్లి నర్సింహులు, అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖరరెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,తాటికుంట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సద్దనోంపల్లి గోపాల్,మున్నెప్ప, పెదొడ్డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు భోజరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల జర్నల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వెల్ఫేర్ బోర్డును సాధించుకున్నామని అన్నారు. ప్రస్తుతం రోజురోజుకు ధరలు పెరగడం ఉపాధి లేకపోవడం వలన అనేక ఆర్థిక ఇబ్బందులకు భవన నిర్మాణ కార్మికులు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. భవన నిర్మాణ కార్మికుల చేపట్టే ఇండ్ల నిర్మాన పనులకు ఇసుక ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి శీను చింతపల్లి ఆంజనేయులు మల్లేష కాశన్న యాదగిరి కృష్ణయ్య రవి శ్రీశైలం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికే మా మద్దతు - నడిగడ్డ హక్కుల పోరాట సమితిలి




**గద్వాల మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్ కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, అక్కల రమాదేవి, బుచ్చిబాబు, తిరుమల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బిజెపి తరపున తాము పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని అందుకోసమే బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు. తమ ఉద్యమాలకు బిజెపి పార్టీ మాకు వేదిక అవుతుందని తెలిపారు. ఉద్యమకాలమనుండి తెలంగాణ వచ్చేవరకు ఉస్మానియా యూనివర్సిటీలో భారత్ ప్రసాద్ సుపరిచితుడు అని అన్నారు. తాను గతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక జాతీయ పార్టీకి దరఖాస్తు చేసుకున్నానని అక్కడి శక్తులు తనను రాకుండా అడ్డుకున్నాయని తెలిపారు. బహుజన నాయకత్వం అంటూ బహుజనులనే మోసం చేస్తున్నారని తెలిపారు. బిజెపి పార్టీ నలుగురు బీసీలకు అవకాశం ఇచ్చిందని అందుకు బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట వేశారని తనకు ఎంపీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపారు అని తెలిపారు. తనకు జడ్పీ చైర్మన్ రాకుండా కొన్ని శక్తులు అడ్డుకున్నాయని అందుకే తాను బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రపంచంలో భారత శక్తిని నరేంద్ర మోడీ ముందుకు తీసుకు వచ్చారని బిజెపి 400 సీట్లు గెలిస్తే మూడవసారి మోడీ ప్రధాని అవుతారని తెలిపారు. నడిగడ్డ అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలుపుతోనే సాధ్యమని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే నడిగడ్డ అభివృద్ధి సాధ్యం

### - నదిగడ్డలో బంగ్లా రాజకీయాన్ని సమాధి చేసే సమయం వచ్చింది. - జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ గెలుపుతోనే నడిగడ్డ అభివృద్ధి సాధ్యమని.. నడిగడ్డలో బంగ్లా రాజకీయాన్ని సమాధి చేసే సమయం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రవల్లిలో చేసిన జన జాతర బహిరంగ సభకు నిర్వహించారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ముఖ్య అతిధిగా హాజయయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రెండు నదుల మధ్య ఉండే నడిగడ్డ.. పౌరుషానికి పెట్టింది పేరు అని.. అలాంటి నడిగడ్డలో అసెబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టేందుకు బిఆర్ఎస్ , బిజెపి ఒక్కటయ్యారన్నారు. నడిగడ్డలో బంగ్లా రాజకీయాన్ని సమాధి చేసే సమయం వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో పెండింగ్ ప్రాజెక్టులు, అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని చూస్తున్న అరుణమ్మను జడ్పిటిసి, ఎమ్మెల్యే, మంత్రిని చేసింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలల కాలేదు.. ఆరు గ్యారెంటిలను అమలు చేస్తున్నామన్నారు. పథకాలు అమలు కావడం లేదు అనే కేటీఆర్ ఒక్కసారి చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కి చూడు.. మా పథకం అమలు తెలుస్తుందన్నారు. జోగులాంబ సాక్షిగా.. 9లోగా రైతు భరోసా నిధులు మీ ఖాతాలో వేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది అన్నారు. పంద్రాగస్టు లోగా రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామన్నారు. పాలమూరు లో వంశీ చందర్ రెడ్డిని, నాగర్ కర్నూల్ లో మల్లు రవిని గెలిపించాలన్నారు. డిసెంబరులో కేసీఆర్ ను ఓడించి పని అయిపోయింది అనుకోద్దని.. అసెబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్ మాత్రమే అని.. ఫైనల్స్ లో గుజరాత్ తరపున నరేంద్ర మోడీ ఉన్నారని, తెలంగాణ తరపున రాహుల్ గాంధీ ఉన్నారని.. గుజరాత్ ను ఓడించి తెలంగాణ ను గెలిపించాలన్నారు.

## రేవంత్ రెడ్డి విషయ పరిజ్ఞానం లేని కుసంస్కారి

### - హామీల పట్ల చిత్తశుద్ధి ఉంటే దేవుని మీద ఒట్లు కాదు నీ బిడ్డమీద ఒట్టు పెట్టు

### - మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రేవంత్ రెడ్డి విషయ పరిజ్ఞానం లేని కుసంస్కారి అని, హామీల పట్ల చిత్తశుద్ధి ఉంటే దేవుని మీద ఒట్లు కాదు నీ బిడ్డమీద ఒట్టు పెట్టాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... కాలం కలసొచ్చి ముఖ్యమంత్రివైన రేవంత్ రెడ్డి కె.సి.ఆర్ ను విమర్శించడం మాని ఇచ్చిన హామీల అమలుకై శ్రద్ధ చూపాలని హితవు పలికారు. శూన్యంలో సునామీ సృష్టించి ఒక్కడుగా బయలుదేరి తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ ని విమర్శించడం అంటే తెలంగాణ ప్రజలను అవమానం చేసినట్లేనని, ఉవ్వెత్తున తెలంగాణ ఉద్యమం సాగుతుంటే చంద్రబాబు నాయుడు వంతపాడిన తెలంగాణా ద్రోహివి నీవని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పదవే లక్ష్యంగా పెట్టుకొని పది పార్టీలు మారిన నీవు కె.సి.ఆర్ నువిమర్శిస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో మోడీని ,ఆంధ్రలో చంద్రబాబు ప్రయోజనాలు కాపాడటానికి నీవు చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో విధానపరమైన విమర్శలు చేస్తే తప్పు లేదు కానీ వ్యక్తిగత విమర్శలు చేసి ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి ముఖ్యమంత్రి హెూదాకు మచ్చ తేవద్దనిని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,బి. లక్మయ్య, బైకానీ శ్రీనివాస్ యాదవ్, పి.రమేష్ గౌడ్, విజయ కుమార్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు

### - టి ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.యాదగిరి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని టి ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి యాదగిరి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన 9 ఇథనల్ కంపెనీలను రద్దు చేయాలని ఇథనాల్ కంపెనీల ద్వారా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదన్నారు ఇటువంటి పరిశ్రమలను ప్రభుత్వాలు తీసుకురకూడదు ఆ పరిశ్రమల ద్వారా చుట్టూ ఉన్న గ్రామాలకు, ప్రజలకు ముప్పు ఉంది అని తెలిపారు చిత్తనూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల భూమి, నీరు, గాలి, వాతావరణం కలుషితం అయి భూమి సాగుకు పనికి రాకుండా ఏడారిగా మారుతుంది .పోలేపల్లి దగ్గర ఏ విధంగా భూమి పంటలు పండకుండగా ఏడారిగా మారుతుందో దాని నుండి వెలువడే వాసనను భరించలేక గ్రామాలను ఖాళీ చేసి పట్టణాలకు వలస పోతున్నారో అట్లాగే చిత్తనూరు చుట్టూ పక్కల ఉన్న గ్రామాలకు కూడ అదే దుస్తితి ఏర్పడడానికి ఎంతో కాలం పట్టే లాగా లేదు త్వరలోనే దానిని ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటారు కనుక ఇట్టి విషపు వ్యర్థాల కంపెనీని వెంటనే రద్దు చేయాలి, ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని ఎక్లాస్పూర్, జిన్నారం, చితనూర్ గ్రామాల రైతులు, ప్రజలు న్యాయ బద్దంగా నిరసన చేస్తున్న వారిపై అక్రమంగా లాఠీ చార్జి జరిపిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐ లను వెంటనే సస్పెండ్ చేసి రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను, రౌడీ షీటర్ గా కేసులు నమోదు చేసిన దానిని వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తున్నాము.అన్నారు ఈ ఇథనాల్ కంపెనీల పట్ల ఇప్పుడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలపాలని డిమాండ్ చేస్తున్నాము వ్యర్థాలను విడుదల చేసే ఇటువంటి కంపెనీలను రద్దు చేయకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తద్వారా ఏర్పడే పరిణామాలకు ఇప్పుడున్న ప్రభుత్వము భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## బి ఆర్ యస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రముకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఎస్ సుందర్. విశ్వనాథ్ గౌడ్ ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి స్వగృహంలో మాజీ సర్పంచ్ ఎస్. సుధాకర్ రెడ్డి సమక్షంలో వారు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ను చూసి ఇతర పార్టీల చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈనెల 13న జరిగే మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సంఘటితంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ .శేఖర్. ఖజామైనొద్దీన్. ఎస్. అశోక్. మల్లికార్జున్ సొలొమోన్ సాగర్. కమ్మరి శ్రీను. జి రాజు గజ్జల రాజు. ఆగస్టీన్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**-జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో దొంగతనాల నిర్మూలన గురించి పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగిందని , గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ వారికి డయల్ 100 లేదా 24ఐ7 పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కి, లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను,టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళ్లినచో సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని మరియు అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది కావున ప్రతి గ్రామంలో ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** 1995 96 సంవత్సరానికి చెందిన 10వ తరగతి జిల్లా ప్రజా పరిషత్ హరిజనవాడ వనపర్తి కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో ఉన్నతంగా జీవించాలని ,గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు . జీవితంలో గొప్పగా జీవించాలని ఇతరుల పట్ల ప్రేమ కలిగి ఉండి చేతనైన సహాయ సహకారాలు చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు . చదువుకున్న అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోయినా ఎవరి స్థాయిలో వారు గొప్పగా జీవనం కొనసాగిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. 28 సంవత్సరాల తర్వాత చాలా గొప్పగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం సంతోషకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు మెమోంటో లు అందించి సత్కరించారు. ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, బల రామమూర్తి, రాములు, ప్రకాష్, వరలక్ష్మి,నసీం, కైసర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వృద్ధుడు మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రనికి చెందిన చిలికేశ్వరం గంగాపురి ( 62) సం, తన కుటుంబీకుల తో కలిసి హైదరాబాదులో పని చేసుకుంటూ అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే గంగాపురికి మద్యం బాగా తాగుడు అలవాటు ఉండటంతో ఆరోగ్యం చెడిపోయింది, అతని భార్య అతడి కొడుకు కుటుంబీకులు హాస్పిటల్ లో చూయించారు.వైద్యులు మద్యం మానివేయాలి అని చెప్పారు.అయిన అతను వారి మాట వినకుండా మద్యం తాగడంతో,అలా తాగితే ఆరోగ్యం చెడిపోతుంది అని ఇంట్లో వాళ్ళు చెప్పడంతో,గంగాపూరి మీరేంది నాకు చెప్పేది అంటూ ఆవేశంతో హైదరాబాదు నుండి రేవల్లికి వచ్చి మద్యం సేవించి ఈరోజు ఉదయం తెల్లవారుజామున తన పొలంలోని మోదుగ చెట్టుకు చీరతో ఉరి వేసుకొని మరణించాడు. అతని కొడుకు బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహానీ అతని కుటుంబ సభ్యులకు అప్పగించినైనది.

## ఎన్నికల నిర్వహణలో ప్రైసైడింగ్ అధికారులదే కీలక పాత్ర -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ తర్వాత కేటాయించిన పి. ఒ లు సహాయ పి ఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ .వి.యం ల పై నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి. ఒ, సహాయ పి. ఒ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ.వి.యం ల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. పి. ఒ డైరీని బాగా చదవాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్ గా ఉంటారని వారి అధికారాలను తెలియజేశారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ.వి.ఎంను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న మీడియన్ ప్లాంటేషన్ పట్టణ హరిత హారము మొక్కలు





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణపేట పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్యం వల్ల మీడియన్ ప్లాంటేషన్ పట్టణ హరిత హారము మొక్కలు ఎండుతున్నాయి. జిల్లా కేంద్రం పరిధిలో రహదారికి మధ్యలో నాటిన మొక్కలు దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగు నెలలుగా సరిగ్గా ఎండాకాలం లోనే మొక్కలకు నీరు లేక, నిర్వహణ కరువైంది. పట్టించుకునే వారు లేక ఎక్కడికక్కడ ఎండల తీవ్రతకు తట్టుకోలేక హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. వీటి సంరక్షణపై అధికారులు పర్యవేక్షణ కొరవడటంతో పచ్చదనం కనుమరుగవుతోంది. ఎండలకు తగ్గట్లు సరైన మోతాదులో రోజూ నీరు అందించకపోవడంతో ఆకులు కొమ్మలు చివరకి మాను వరకు దెబ్బతిని మోడుబారుతున్నాయి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి పొడవునా డివైడర్ల మధ్య ఉన్న మొక్కలకు సరిగా నీరందడంలేదు. జిల్లా కేంద్రంలో సింగారం రోడ్ నుండి యాద్గీర్ రోడ్ ఇటు దామర్ గిద్ద వైపు వేళ్ళు రోడ్ చివరి వరకు రహదారి పొడవునా డివైడర్ల మధ్యలోని, మొక్కలు నాటారు. వీటికి రోజూ మూడు పూటలు ట్యాంకర్లతో నీరు పట్టాలని గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు నిధులు అప్రూవల్ చేశారు. వాస్తవానికి నీటి సరఫరా అంధక ఎండల తీవ్రతకు హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. వీటి సంరక్షణపై అధికారులు , పాలకులు నిర్లక్ష్యం వీడి వేంటనే చర్యలు తీసుకొని వర్షాలు పడేవరకైన నీళ్లు పట్టించి మొక్కలను రక్షించాలని పేట ప్రజాలు కోరుతున్నాను.

## గిరిజనుల అభ్యున్నతి భాజపాతోనే సాధ్యం.

**- కేంద్రమంత్రి డాక్టర్ యల్ మురుగన్**





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** గిరిజనుల అభ్యున్నతి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్యాంస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ నాగర్ కర్నూలు పార్లమెంట్ ఆత్మీయ సమ్మేళనంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సమాజంతో భారతీయ జనతా పార్టీకి అవినాభావ సంబందం ఉంటుందని, గిరిజనుల స్థితి గతులను మార్చే ప్రయత్నం చేసిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని కేంద్ర మంత్రి వర్యులు ముర్ గన్ స్పష్టం చేశారు.భారత ప్రథమ మహిళగా గిరిజన బిడ్డను నిలిపిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే,తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ ఇచ్చిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని వారు తెలియజేసారు, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు గిరిజనుల మద్దతు వంద శాతం ఉంటుందని భావిస్తున్నట్టు ఆయన తన ఆశాభావం వ్యక్తం చేశారు, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఈ దేశం కోరుకుంటుందని స్పష్టం చేశారు, ప్రపంచ దేశాల్లో భారత్ నీ విశ్వగురువుగా నిలపటమే లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారిని మరో సారి మూడో సారి ప్రధానిగా గెలిపించాలని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ గెలుపుకు గిరిజనులు ఏకం కావాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు గారు , గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ గారు, భాజపా నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, మంగ్య నాయక్, రవి నాయక్, రేణయ్య, గణేష్ మోడీ, పత్య నాయక్, చందులాల్ చౌహాన్, నరేందర్ రావు, సైదులు యాదవ్, జానకి, సుగుణమ్మ, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలి

**- పోలీసు విచారణ రిపోర్ట్, బిజెపి స్క్రిప్ట్ లాగా ఉంది. - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది**



వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేసి రోహిత్ చట్టాన్ని తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి ,నాటి బిజెపి లీడర్లు, వి.సి. హారస్మెంట్ వల్లన ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి రోహిత్ వేముల తను కులం గురించి అబద్ధం చెప్పాడని అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీలు రిపోర్ట్ కోర్టుకు సమర్పించడం జరిగిందని, దానిలో పోలీసులు రోహిత్ ఆత్మహత్య కారణం ఏమిటి?,తను ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో తను రాసిన లెటర్ లో వివక్ష గురించి మాట్లాడి యూనివర్శిటీ గురించి రాసిన అంశాలపై విచారణ జరపకుండా పోలీసులు రోహిత్ వేముల కులం ఎమిటి? కులం కాదు కాబట్టి భయపడి చనిపోయాడని తెలపడం అత్యంత దుర్మార్గపు చర్య అని, బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బిజెపి మాజీ మంత్రి, బండారు దత్తాత్రేయ, వి.సి. పొదిల అప్పారావు, ఎబివిపి లీడర్లు నన్ను మానసికంగా హింసించడం, రస్టికేట్ చేయించడం చేశారని రోహిత్ వేముల చెప్పి వివక్ష వ్యతిరేకంగా, తనను యూనివర్శిటీ నుండి వెలివేయడాన్ని నిరసనగా వెలివాడ ఏర్పాటు చేసుకోని మరి నిరసన చేయలేదా? మరి కులం కాదు కాబట్టి భయపడి ఎలా ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ప్రశ్నించారు. ఈ రిపోర్ట్ అంతా బిజెపి స్క్రిప్ట్ రిపోర్ట్ లాగానే ఉందని రాష్ట్ర కమిటీ విమర్శించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు కేసు రీ-ఓపెన్ చేయడానికి ఆదేశించడం, హైకోర్టులో రిట్ వేయడాని స్వాగతిస్తున్నామని ఇది రాజకీయ అంశంగా కాకుండా రోహిత్ వేములకు న్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. యూనివర్శిటీలో రోహిత్ లాగా ఆత్మహత్యలు చేసుకోకుండా మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా రోహిత్ చట్టాన్ని తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, భరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు నీలోత్పల్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్స్ ఆశయాలను కొనసాగిస్తాం-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మానవాళి మనగడకు మార్క్సిజం ప్రాణవాయువు లాంటిదని ప్రపంచ పోరాటాలకు స్పూర్తి మార్క్సిజమని దానిని రాసిన కారల్ మార్క్స్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కారల్ మార్క్స్ 206 జయంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికులు ప్రజలు చాలా దోపిడి గురవుతుంటే మార్క్సిజన్ ద్వారా దోపిడిని ప్రజలకు తెలియజేసిన మహెూన్నత వ్యక్తి కారాలు మార్క్స్ అని అన్నారు. మార్క్సిజం మానవాళి అభివృద్ధికి తోడ్పడుతుందని దోపిడీ చేసే వర్గాలపై గొడ్డలి పెట్టు లాంటిదని ఆయన అన్నారు. మార్క్సిజం ద్వారానే సమాజం మారుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ నాయకులు సత్యనారాయణ నరసింహ క్రాంతి శివరాం వెంకటయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐసిసి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఐజ మండల పరిధిలోని వేణు సోంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివన్న మరియు ముగొనిపల్లె చంద్రన్న గౌడ్ తో పాటు 50 మంది కార్యకర్తలను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆయనతోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడికొండ లక్ష్మీకాంతరావు ఈడుగోనిపల్లె బడే సాబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ బలపరిచిన అభ్యర్థి గెలిపిద్దాం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** శాంతినగర్ లో భవాని ఫంక్షన్ హాల్ నందు జరిగిన వడ్డేపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రైతులకు ఈ పదేళ్లపాటు ఏలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు 24 గంటల కరెంటు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం జరిగింది. రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం జరిగింది. ప్రతి చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించారు. రైతుల కోసం ఎంతో కష్టపడినా ఏకైక నాయకుడు కేసీఆర్ అని ఆయన గర్వంగా చెప్పారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యము ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రైతుల గురించి ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. రైతులకు పంటలు ఎండిపోతున్నాయి . సరైన నీళ్లు కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను రైతులు ఎదుర్కొనే పరిస్థితి నేడు మనకు స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన 6 గ్యారంటీల పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయలేదని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి వడ్డేపల్లి ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ముద్రించిన పుస్తకం ఆవిష్కరణ...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని సిపిఎం పార్టీ ముద్రించడంతో ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్, సిపిఎం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ బిజెపి పాలనలో మాటల మూటలు తప్ప అభివృద్ధి ఎక్కడ లేదని ఆరోపించారు, అభివృద్ధి లో ఇతర దేశాలు పోటీ పడుతుంటే ధరల పెరుగుదలతో పోటీపడే స్థితికి మన దేశాన్ని దిగజరారన్నారు, రాజ్యాంగాన్ని రద్దు చేసే పనికి బీజేపీ పూనుకుందని, మతం ముసుగు తొడుక్కొని మతోన్మాదాన్ని పెంచి భావోద్వేగాలతో పక్కదారి పట్టించే పని బిజెపి చేస్తుందన్నారు, విదేశాల్లో స్విచ్ బ్యాంకుల్లో మూలుగుతున్న అవినీతి సొమ్ము తెచ్చి దేశంలో ప్రతి ఒక్కరి అకౌంటులో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇప్పటివరకు జన్ధన్ ఖాతాలు ఖాళీగానే ఉన్నాయని దుయ్యబట్టారు, ఒకే దేశం ఒకే పన్ను అని జీఎస్టీ తెచ్చి ప్రతి సరుకు మీద పన్ను విధించారన్నారు, తినే తిండి ఉప్పు పప్పు నూనె కూరగాయలు పుస్తకాలు వైద్యం మందులు ఆఖరికి శవపేటికలపై కూడా జీఎస్టీ పనులు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు, దళిత గిరిజన మైనారిటీలపై దాడులు చేశారు, మహిళలపై లైంగిక దాడి చేసే వారికి మద్దతుప్రకటించారు, ప్రశ్నించడం వారిని ప్రజాస్వామ్య హక్కులు కావాలన్న వారి మీద దేశద్రోహం ముద్ర వేసి జైల్లో నిర్బంధించారు, టీవీ ఛానల్ లను కట్టడి చేశారు, ప్రజలకు నిజాలు తెలియకుండా జాగ్రత్తపడ్డారు, దేశాన్ని బిజెపి ప్రభుత్వం అంబానీ ఆదానిల పేరడుగా మార్చేసిందని అన్నారు, బిజెపి బందికానగ తెలంగాణను చేయడం దేశం మొత్తం బిజెపి నుంచి విముక్తి చేయాలని అన్నారు, ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు చరమ గీతం పాడి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి, ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏపీ, మల్లయ్య, సి, బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, జగన్, లక్పతి నాయక్, శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

- గడపగడపకు కాంగ్రెస్ హామీలను వివరించాలి
- మల్లు రవి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని గత నాలుగు నెలల క్రితం జరిగిన ఎన్నికలలో ఋజువైందని అదే ఉత్సాహంతో మరోసారి శక్తివంచన లేకుండా పనిచేసే మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని పాలెం శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే హామీలను వివరించాలని ఉన్న కొద్ది రోజుల్లో ప్రతి కార్యకర్త చురుగ్గా పనిచేసే మల్లు రవి గెలుపు లో కీలక పాత్ర పోషించాలని సూచించారు వారం రోజులు కష్టపడి కాంగ్రెస్ పార్టీకి గెలిపిస్తే రాబోయే రోజులు మొత్తం కార్యకర్తల వేనని వారి గ్రామాలలో అన్ని రకాల అభివృద్ధి పనులను ఎంపీ ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పరచుకోవచ్చని వివరించారు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు మల్లురవి నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడని కొత్తగా వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిజెపి అభ్యర్థి భరత్ కుమార్ కార్యకర్తలకు కూడా సరిగా తెలవాలని అలాంటివారిని ఓట్లు వేసి గెలిపిస్తే చేసేదేమీ లేదని ప్రజలకు వివరించాలని కోరారు అనంతరం వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి జెడ్పిటిసి హరిచరణ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మల్లురవి కుమార్తె శృతి సిపిఐ మండల కార్యదర్శి పి కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ నియామకం



**లింగాల, మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలం లోని ధారారం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ కు పదోన్నతి కల్పిస్తూ అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అనేక ఆందోళన కార్యక్రమంలో కీలక పాత్ర పోషించి యువతను ప్రేరణ కలిగిస్తూ క్షేత్రస్థాయిలో యూత్ కాంగ్రెస్ పటిష్టపరిచి కాంగ్రెస్ పార్టీలో యువతను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సేవా దృక్పథంతో గ్రామాలలో చేస్తున్న సేవలను గుర్తించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సిఫారసు మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఎన్నిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ప్రజల చెంతకు కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రాన్ని ఇంటింటికి చేర్చడంలో జాతీయ స్థాయిలో నేషనల్ యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ఓటిపి డాష్ బోర్డు నందు తెలంగాణను మొదటి స్థానంలో నిలిపి నల్లమల ప్రాంత ఖ్యాతిని పెంచిన శ్రీనివాస రాథోడ్ ఇటీవల రాష్ట్ర, జాతీయస్థాయిలో కాంగ్రెస్ వర్గాల నుండి ప్రశంసలను అందుకున్నాడు.అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆశీస్సులతోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో తనకు తగిన గుర్తింపు లభించిందని అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించబడ్డ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. పార్టీ కార్యకలాపాల నిర్వహణలో అండగా నిలుస్తూ తగు సూచనలు సలహాలు ఇస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు ఎప్పుడూ రుణపడి ఉంటారని కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ అందరి సహకారంతో మాతృ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సమన్వయ పరుచుతూ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## మతోన్మాద పార్టీ బీజేపీ ని ఓడించాలి

- భారత రాజ్యాంగాన్ని కాపాడండి
- సిపిఐ(యం ) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల కేంద్రంలో చైతన్య భారతి పాఠశాల లో ఆదివారము భారత కమ్యూనిస్ట్ (మార్క్సిస్ట్ )పార్టీ మండల జర్నల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు హాజరైన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ పదేండ్ల మోడీ పాలనా ప్రజల సమస్యలు పరిష్కరించడములో విఫలమైందని మతం పేరుతో రాముడు పేరుతో ప్రజల మధ్యన విభజన సృష్టిస్తూ మతోన్మాద రాజకీయాలు చేస్తుందన్నారు ఈసారి మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మత రాజ్యాంగన్ని స్థాపించాలని ప్రయత్నిస్తుందన్నారు కుల్లా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా దేశ సమైక్యతకు శ్రామికుల ఐక్యతకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న అన్ని పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుందని ప్రత్యామ్నాయ విధానాలు అమలు పరచడం ద్వారా కేరళ వామపక్ష ప్రభుత్వం దేశానికే దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు ప్రజాస్వానం లౌకిక విలువల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడే పార్టీ దేశంలో ఏదైనా ఉందంటే సిపిఐ(ఎం )పార్టీలే అన్నారు కానీ ప్రస్తుత పరిస్థితులలో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదా బీజేపీ ని గద్దె దించాలంటే ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్ పార్టీ సభ్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఊపందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- అందుగుల, కూభ్యతాండ, అంతంపేటలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బి.కె.ఆర్
- కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో అమలుచేసే 5 న్యాయ పథకాలను ప్రజలకు వివరింపు
- పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 05): మాడ్గుల మండలంలోని వివధ గ్రామాలు, తాండాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని అందుగుల, అంతంపేట, కూభ్యతాండలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు , ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 5 న్యాయ పథకాలతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభవృద్ధ పథకాలను ప్రజలకు వివరించారు. బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మేలు జరుగుతుందని, ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓట్లువేసి గెలిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరారు. ఆయా గ్రామాలు, తాండలో నిర్వహించిన కార్యక్రమంలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్‌లు కొప్పుల జగన్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, అందుగుల గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బషీరుద్దీన్, పర్వతాలు యాదవ్, పోతులపల్లి శ్రీను, రమేష్, బైకని మల్లయ్య యాదవ్, కొప్పుల శ్రీను, దామర్ల వెంకటయ్య, సీత వేణు, పందుల సత్తయ్య, గ్యార సంజీవ, కొప్పుల పుల్లయ్య గౌడ్, మహేష్ గౌడ్, వెంకటయ్య, గొసుల తిరుపతి, కొప్పుల యదయ్య, ఉడుతల కృష్ణ, నడ్డింపల్లి ఆంజనేయులు, కొప్పుల గణేష్,, సీత అంజయ్య, ఎనమల్ల రమేష్, ఇస్మాయిల్, గోపాల్, కొండల్ గౌడ్, కొప్పుల మహేష్, ఎటెల్లి మాహేష్ రుద్రాక్షల రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలి



మణికొండ, మేజర్ న్యూస్ (మే 5)ః ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలని శరత్‌చంద్ర అన్నారు. మణికొండ మన్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహత్మగాంధీ పార్కులో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కౌన్సిల్ కమీషనర్ శరత్‌చంద్ర ఓటర్ అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని ఎన్నికల పర్వంలో వృధా పరచకుండా నిర్చయంగా ఓటు వేసి మంచి నాయకత్వాలను ఎన్నుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్కాపూర్ అధ్యక్షుడు వంశీ, ఆల్ కాలనీ ఫేడరేషన్ కార్యదర్శి ఆంజనేయులు, వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి దిలీప్‌కక్కడ, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం

### పహాడీ షరీఫ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొండల్ యాదవ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జల్ పల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ కొండల్ యాదవ్.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ గ్రామంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని,అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పహాడీ షరీఫ్ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని పహాడి షరీఫ్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకొనే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉంటే మానసిక ప్రవాంతత లభిస్తుందని మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట చైర్మెన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మర్రిగుంత తండాలో నిర్మిస్తున్న తుల్జా భవాని దేవాలయ స్లాబ్ నిర్మానానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేవారు. దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహకరించి చేయూత అందించాలని ఆయన కోరారు. అడగగానే గుడి నిర్మానానికి సహకారం అందజేసిన ఉప్పల వెంకటేసకు ఈ సందర్భంగా తండా వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, చందు, గోపి, భరత్, తావుర్య, దావూజ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



తుర్కయంజాలు, మేజర్ (న్యూస్ మే 5) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు కాంగ్రెస్ నాయకులు వేముల అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలోకి విస్తృాఎతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, అంజయ్య, నక్క రమేష్ గౌడ్, కుమార్ గౌడ్, బుచ్చి రెడ్డి, నర్సింగ్, కొండల్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 5)..... చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని శంకర్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ మున్సిపల్ లోని 13, 14, 15 వార్డులలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడీల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృాఎద్ధి సాధించనుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేర్చి తీరుతుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఎంపీ రంజిత్ రెడ్డికి మరో 5 ఏళ్ళు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. మే 13న ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్, మోహన్ రెడ్డి, షేరి అనంతరెడ్డి, ప్రవీణ్ కుమార్, రామచందర్,శ్రీధర్, శ్రీశైలం,కృాఎష్ణారెడ్డి, కాశెట్టి మోహన్, పాండురంగారెడ్డి, శ్రీధర్ గౌడ్, తౌఫిక్, మహమూద్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పకుండ నిలబెట్టుకుంటుంది : టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 05): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. ప్రజల ఆధరాభిమానాలతో కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలం గోవిందాయపల్లి , గోవిందాయపల్లి తాండ, వాసుదేవ్‌పూర్ గ్రామాలలో ఆదివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ , డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భీక్య నాయక్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు జగన్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మానాయక్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు హజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ లు హామీలు కొన్ని అమలు అయ్యాయని కొన్ని మన జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా కొన్ని గ్యారెంటీ పథకాలు సాధ్యం కాలేదని జూన్ 4 తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడంతో పాటు ఆగస్టు 15న రైతులకు రుణ మాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉన్న హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రావి గారికి ఓటు వేసి గెలిపిస్తే కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే పాంచ్ న్యాయ్ గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని శ్రీనివాస్‌గౌడ్, నివాస్‌రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పాత్లావత్ నరేందర్‌నాయక్, రామునాయక్, మాధారం శేఖర్‌గౌడ్, శివాజీ, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కంగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, బీచ్యనాయక్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శ్రీశైలం, లచ్య, తులసిరామ్, రామకృష్ణ, కేశవులు, రాజుగౌడ్, విట్టల్, సికిందర్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా హిమగిరినగర్ కాలనీ మెథడిస్ట్ చర్చిలో క్రిస్టియన్‌లను కలిసి ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు మిత్ర కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కో ఆప్షన్ సభ్యులు మాలకిరత్నం, పాస్టర్ విల్సన్ కుమార్, సుధాకర్, వెస్టర్న్ కాలనీ అధ్యక్షుడు శాంతికుమార్‌లు పాల్గొన్నారు.

# జల్ పల్లి పెద్ద చెరువులో ఘోర ప్రమాదం

**- చేపల వేటకు వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు - గల్లంతయిన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పహాడీ షరీఫ్ పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):చేపల వేటకు వెళ్లిన ఐదు గురు యువకులలో ఇద్దరు యువకులు ప్రమాదశవత్తు చెరువులో మునిగి గల్లంతైన సంఘటన పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది.పహాడిషరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.ఎర్రకుంట బార్కస్ కు చెందిన ఐదుగురు యువకులు జల్ పల్లి పెద్ద చెరువుకు చేపల వేటకు ఆదివారం ఉదయం 8గంటలకు వెళ్లారు.చెరువులో గల ఓ గుండు పై ఎర్రకుంట కు చెందిన అబ్దుల్ వాహేద్14, బార్కస్ కు చెందిన ఉస్మాన్ నహది 16,మరో యువకుడు నిలబడి చేపలు పడుతుండగా ప్రమాదశవత్తు ముగ్గురు యువకులు జారీ చెరువులో పడ్డారూ.అందులో ఈత వచ్చిన యువకుడు ఒడ్డుకు వచ్చాడు.మిగతా ఇద్దరు యువకులు ఎర్రకుంటకు చెందిన అబ్దుల్ వాహెద్, బార్కస్ కు చెందిన ఉస్మాన్ నహదిలు చెరువులో మునిగిపోయారు.స్థానికులతో సమాచారం అందుకున్న పహాడిషరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ తన సిబందితో జల్ పల్లి పెద్ద చెరువుకు వెళ్లి స్థానిక ఈత గాళ్ళతో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సాయంత్రం 4 గంటల నుండి అగ్నిమాపక బృందంతో గల్లంతయిన యువకుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## తాండూరులో జరిగిన భద్రేశ్వర స్వామి జాతరలో నేతల మధ్య గొడవ, రభస

- అర్ధరాత్రి జాతరలో నేతల మధ్య తోపులాట, గొడవ -గోడవను కంట్రోల్ చేయవల్సిన పోలీసులు శోద్యం చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైనం -ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గీయుల మధ్య గొడవ





తాండూరు మేజర్ న్యూస్ (మే 05)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ భవిగి భద్రేశ్వర స్వామి వారి జాతరలో శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో తీవ్ర గొడవ, రభస జరిగింది. స్వామి వారి జాతర ఉత్సవాల్లో ఇలాంటి గొడవలు జరగడంతో భక్తులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిల వర్గీయుల మధ్య తీవ్ర గొడవ జరిగింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో రథోత్సవానికి హారతి ఇచ్చే ముందు ఈ గొడవ నెలకొంది. జాతర వేడుకల్లో భాగంగా రథోత్సవానికి పూజలు చేసి హారతి ఇచ్చి రథాన్ని లాగడం సంప్రదాయం. ఈ నేపథ్యంలో హారతి ఇచ్చే ముందు రెండు పార్టీల నేతల మధ్య గొడవ మొదలై ఒకరికొకరు నెట్టుకుంటు, నువ్వెంత అంటే నీవెంత అని తిట్టుకున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గీయులే ఎక్కువగా గోడవపడ్డారు. ఇంత గొడవ జరుగుతున్న అక్కడనే ఉన్న పోలీసు అధికారులు నోరు మేధపకపోవడం కోసమెరుపు. పోలీసులు సరైన కంట్రోల్ చేయకపోవడం తోనే గొడవ అధికంగా జరిగిందని చెప్పవచ్చు. తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ సరైన రీతిలో వ్యవహరించలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి గొడవ గత ఏడాది జాతరలో కూడా జరిగిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ ఐన పట్నం మహేందర్ రెడ్డి,అప్పట్లో ఎమ్మెల్యే గా ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డి వర్గీయుల మధ్య తీవ్ర గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఆ గొడవ నేపథ్యంలోనే అప్పట్లో టౌన్ సిఐగా ఉన్న రాజేందర్ రెడ్డిని మహేందర్ రెడ్డి తీవ్ర భూతు పదాలతో తిట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిన విషయం తెలిసిందే. గతంలో జరిగిన సంఘటనను పునరుద్ధం కాకుండా పోలీసు అధికారులు, ఎండోన్మెంట్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. స్వామి వారి సన్నిధిలో ఇలాంటి గొడవలు జరగడం మంచి పద్ధతి కాదని పలువురు అంటున్నారు. ఏదేమైనా నిర్లక్ష్యం అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకొని, గొడవకు కారణం ఐన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ వ్యక్తం అవుతోంది.

## ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

- నిరుపేదలకు నిలువెత్తు సాక్షంగా కాంగ్రెస్ పార్టీ - ఇందిరమ్మ పాలన మళ్లీ రావాలి
- రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి -మాజి శాసన సభ్యులు తీగల కృషాణ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 30 వ 35వ 13వ డివిజన్లో ప్రశాంత్ నగర్ ఫేస్ 1 మురళీకృష్ణ నగర్ భాగ్యనగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13,30,35 డివిజన్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మీర్పేట్ మాజీ ఎంపీటీసీ దేరంగుల యాదయ్య ఆధ్వర్యంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతా రంజిత్ రెడ్డి తో కలిసి ఎన్నికల భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు నేరెళ్ల శారద హాజరై,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున మెజార్టీ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీ అమల్లో భాగంగా ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొనియాడారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని తీగల కృష్ణారెడ్డి కోరారు. మాజీ ఎంపీటీసీ డి. యాదయ్య మాట్లాడుతూ... నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రంజిత్ రెడ్డి ని పార్లమెంటు ఎంపీగా గెలిపించాలని కోరారు. యావత్ భారతదేశం ప్రజలందరూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అనుకుంటున్నారన్నారు. ప్రజలందరూ మార్పు కోరుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు పరువులు మహిళలు కార్పొరేటర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05):చేవెళ్ల పార్లమెంట్లో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ గెలుపు లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలోని శేర్లింగంపల్లి రాజేందర్ నగర్ మహేశ్వరం నియోజకవర్గాలలో ఈనెల ఆరవ తేదీ అనగా రేపు జరిగే కల్వకుంట్ల తారకరామారావు రోడ్డు షో కార్నర్ మీటింగ్లను విజయవంతం చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పిలుపు ఇచ్చారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ఆర్టిఏ ఆఫీస్ దగ్గర సాయంత్రం 6 గంటలకు రాజేందర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవ్పల్లి గణేష్ నగర్ చౌరస్తా వద్ద మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం ఏడు గంటలకు రోడ్డు షో కార్నర్ మీటింగ్లలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ బస్సు యాత్రకు విశేష స్పందన వస్తుందని గ్రేటర్ పరిధిలోని కేటీఆర్ ప్రచారానికి కూడా అనూహ్య స్పందన వస్తుందని మాజీ మంత్రి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు బి ఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆమె అన్నారు.

## మూడోసారి కూడా మోదీ సర్కారే

**- బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణమ్మ భారీ మెజారిటీతో గెలుపు ఖాయం**

**- బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి**



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 5): దేశంలో మూడోసారి కూడా మోదీ సర్కార్ ఏర్పాటవుతుందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన కొడంగల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూనంచంద్‌లాహోటీ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల వారి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ గెలుపుకు దోహదం చేస్తాయన్నారు. డీకే.అరుణ గెలుపుతో మహబూబ్‌నగర్ జిల్లా అన్నీ విధాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, యువత, ప్రజలు బీజేపీవైపే మొగ్గు చూపుతున్నారన్నారు. పదేళ్ల మోదీ పాలనలో దేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, గంటి సర్వేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, బందెప్ప, కుంద్రు నర్సిములు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెడ్ల కృతజ్ఞత సభ

**జయప్రదం చేయాలని రెడ్లకు పిలుపు నిచ్చిన శశిధర్ రెడ్డి**



శామిరేపేట, మేజర్ న్యూస్ (మే 05)ః దశాబ్దకాల రెడ్ల పోరాటాన్ని గుర్తించి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెడ్ల కృతజ్ఞత సభ ను మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో రెడ్డి జే ఏ సి ఆధ్వర్యంలో నేడు సోమవారం సాయంత్రం 5గంటలకు నిర్వహించబడుతుందని అలాగే ఈ సభలో రెడ్ల హక్కుల కోసం పోరాడిన ఉద్యమ కారులకు ప్రభుత్వ పెద్దలచే సన్మానం , గుర్తింపు పత్రం బహుకరణ చేయడం జరుగుతుందని దేవర్ యాంజల్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్టా శశిధర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి రెడ్డి సోదరు లందరూ కుటుం బసమేతంగా విచ్చేసి కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని కోరారు.



